




Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com






ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 611 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర శనివారం13 డిసెంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం


## మరోసారి ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు

-ఈ నెల 18, 19 తేదీల్లో ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు

-రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించనున్న సీఎం

-కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు

2



## వరల్డ్ కప్ గెలిచిన భారత అంధుల మహిళల జట్టుకు పవన్ కల్యాణ్ ఘనసత్కారం

-ప్రపంచ కప్ గెలిచిన అంధుల జట్టుతో పవన్ భేటీ

-ఒక్కో క్రీడాకారిణికి రూ.5 లక్షల చెక్ అందజేత

-క్రికెటర్ల సౌకర్యాలపై సీఎంలకు లేఖ రాస్తానని హామీ

-కెప్టెన్ దీపిక గ్రామ సమస్యపై అధికారులకు తక్షణ ఆదేశాలు

2








## చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లకు గ్రీన్ సిగ్నల్

-భద్రతా చర్యలతో నిర్వహణకు కర్ణాటక ప్రభుత్వం అనుమతి

-దుర్ఘటన తర్వాత నిలిచిపోయిన మ్యాచ్‌ల పునరుద్ధరణ

-డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కీలక ప్రకటన

-హోంమంత్రి ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

2



## మోదీ తీరు పచ్చకామెర్ల సామెతలా ఉంది: వైఎస్ షర్మిల

-ఏపీలో కూటమి పాలన భేషుగ్గా ఉందన్న ప్రధాని మోదీ

-ప్రజల కష్టాలు కనిపించడం లేదా అంటూ షర్మిల ఫైర్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై, ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీలో కూటమి పాలన బాగుందని ప్రధాని చెప్పడం చూస్తుంటే, పచ్చకామెర్లు సోకిన వ్యక్తికి లోకమంతా పచ్చగా కనిపించినట్లుందని ఆమె ఎద్దేవా చేశారు.



2

## ఇండిగోకు మరో షాక్.. రూ.58 కోట్ల జరిమానా

-ఇండిగోకు రూ.58.75 కోట్ల జీఎస్టీ జరిమానా

-వందల విమానాలు రద్దు కావడంతో ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు

-నిర్లక్ష్యం వహించిన నలుగురు ఫ్లైట్ ఇన్‌స్పెక్టర్లను తొలగించిన డీజీసీఏ



Regd.No : AP-03-0000025
సింహగర్జన
www.simhagarjana.com



# 2027 జనాభా లెక్కలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్...

దేశవ్యాప్తంగా నిర్వహించే అతిపెద్ద పరిపాలనాపరమైన ప్రక్రియ, జనాభా లెక్కలు-2027కు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో చేపట్టనున్న ఈ బృహత్ కార్యక్రమానికి రూ.11,718.24 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ఆమోదముద్ర వేశారు. ఈ జనగణనలో జనాభాతో పాటు కులాల వారీగా వివరాలను కూడా సేకరించనుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి దశలో భాగంగా 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో 'ఇళ్ల జాబితా, గృహ గణన' (%ఎశీబంవశ్రీఱర్‌అఅస్త్ర ఖఅఎ ఎశీబంఅఅస్త్ర జవఅంబం%) చేపడతారు. ఇక రెండో దశలో అసలైన 'జనాభా లెక్కింపు' (%ూశీజూబశ్రీఞఅశీఅ జుఅబవఎవతీఞఅశీఅ%) కార్యక్రమాన్ని 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. అయితే, లడఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని మంచుతో కప్పబడిన ప్రాంతాల్లో మాత్రం జనాభా లెక్కింపును 2026 సెప్టెంబర్‌లోనే పూర్తి చేస్తారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో సుమారు 30 లక్షల మంది ఫీల్డ్ సిబ్బంది పాల్గొననున్నారు.

**తొలి డిజిటల్ సెన్సస్... అనేక కొత్త ఫీచర్లు**

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇది 8వ జనాభా గణన కాగా, మొత్తంగా 16వది. ఈసారి దీనిని పూర్తిస్థాయిలో సాంకేతికతను జోడించి డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నారు. డేటా సేకరణ కోసం ప్రత్యేకంగా మొబైల్ అప్లికేషన్‌ను (ఆండ్రాయిడ్, ఐఓఎస్ వెర్షన్లలో) వినియోగిస్తారు. మొత్తం ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 'సెన్సస్ మేనేజ్‌మెంట్ %డ% మానిటరింగ్ సిస్టమ్ (%జవీమీ%)' పేరుతో ఒక ప్రత్యేక పోర్టల్‌ను అభివృద్ధి చేశారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనిని రియల్ టైంలో సమీక్షించే వీలుంటుంది.

ఈసారి ప్రజలకు 'సెల్ఫ్-ఎన్యూమరేషన్' పేరుతో స్వయంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారు. దీంతో పాటు, అత్యంత ముఖ్యమైన అంశం కులగణన. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ 2025 ఏప్రిల్ 30న తీసుకున్న నిర్ణయం మేరకు, ఈ జనాభా గణనలో కులాల వారీగా వివరాలను కూడా ఎలక్ట్రానిక్ పద్ధతిలో సేకరిస్తారు. రెండో దశలో జనాభా లెక్కింపుతో పాటే ఈ ప్రక్రియ జరగనుంది.

**అమలు, ప్రయోజనాలు**

ఎప్పటిలాగే, ప్రభుత్వ ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన ఇతర సిబ్బంది ఎన్యూమరేటర్లుగా వ్యవహరిస్తారు. తమ సాధారణ విధులతో పాటు అదనంగా ఈ పని చేస్తున్నందున వారికి ప్రత్యేక గౌరవ వేతనం చెల్లిస్తారు. ఈ డిజిటల్ ప్రక్రియ వల్ల డేటా నాణ్యత పెరగడమే కాకుండా, ఫలితాలు అత్యంత వేగంగా అందుబాటులోకి వస్తాయి. 'సెన్సస్-యాజ్-ఎ-సర్వీస్ (%ఝ్ఝూ%)' విధానంలో ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు అవసరమైన డేటాను సులభంగా, వేగంగా, యంత్రాలు చదవగలిగే ఫార్మాట్‌లో అందిస్తారు. ఇది విధాన రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఈ బృహత్ కార్యక్రమం ద్వారా గణనీయమైన ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి. వివిధ సాంకేతిక పనుల కోసం స్థానిక స్థాయిలో సుమారు 18,600 మందిని 550 రోజుల పాటు నియమించుకోనున్నారు. దీని ద్వారా దాదాపు 1.02 కోట్ల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా. ఈ డిజిటల్ ప్రక్రియలో పాల్గొనడం వల్ల సిబ్బందికి సాంకేతిక నైపుణ్యాలు కూడా పెరుగుతాయి. గ్రామ, వార్డు స్థాయి వరకు సూక్ష్మస్థాయిలో డేటాను అందుబాటులో ఉంచడం ఈ సెన్సస్ ముఖ్య ఉద్దేశం

# ఉత్తరాంధ్రలోని వివిధ ప్రాజెక్టులను ఏరియల్ విజిట్ చేసిన సీఎం చంద్రబాబు

– విజయనగరం:ఉత్తరాంధ్రలో నిర్మితం అవుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని స్వయంగా చూసేందుకు సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే నిర్వహించారు.పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాల్ని హెలికాప్టర్ ద్వారా పరిశీలించారువిశాఖ ఎకనామిక్ రీజియన్ లో కీలకమైన ప్రాజెక్టుల పురోగతిని అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, రాయ్ పూర్ విశాఖ జాతీయ రహదారి, తీర ప్రాంతంలోని రహదారులు, కనెక్టివిటీ ప్రాజెక్టుల గురించి అధికారులతో చర్చించారు.

# హెల్త్ కవరేజ్లో ప్రభుత్వ సేవలు సద్వినియోగం చేసుకోండి

## - డిఎల్ఎస్ఎ సెక్రటరీ డా. కృష్ణ ప్రసాద్

– విజయనగరం:

పుష్పగిరి కంటి ఆసుపత్రిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగా హన సదస్సుకు సీనియర్ సివిల్ జడ్జి మరియు డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి డా. ఎ.కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు గురించి , వాటిని ఎలా ఉపయోగించుకోవాలో అవగాహన కలిగించారు. న్యాయ సేవాదికార సంస్థ ద్వారా అందిస్తున్న ఉచిత న్యాయ సేవలు కూడా ప్రజలు వినిగించుకోవాలని తెలియచేసారు. అనంతరం పుష్పగిరి హాస్పిటల్ ని సందర్శించి రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సిహెచ్ రాజేశ్వరరావు, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ డి మురళీ, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కుప్పిలి సాయిరాం, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా మేనేజర్ దూబ రాంబాబు, టీం లీడర్ తుంపల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో 27 మందికి జరిమానా, ఇద్దరికి జైలుశిక్ష


– విజయనగరం:.

పట్టణంలో ఇటీవల చేపట్టిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 29 మందిని కోర్టులో హాజరుపరచగా 27 మందికి ఒక్కొక్కరికి రూ.10,000లు జరిమానా, ఇద్దరికి జైలుశిక్ష విధిస్తూ అడిషనల్ జుడిష్యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ. ఎం. ఎస్. హెచ్. ఆర్. తేజ చక్రవర్తి గారు డిసెంబరు 11న తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ తెలిపారు.జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నియంత్రించుటలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్న వాహనదారులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు జిల్లాలో ఆకస్మికంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఇటీవల పట్టణంలో విజయనగరం ట్రాఫిక్ సిఐ సిహెచ్. సూరినాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన 29 మందిని కోర్టులో హాజరుపరచగా 27 మందికి ఒక్కొక్కరికి రూ.10,000లు జరిమానా చొప్పున రూ.2,70,000లు, ఇద్దరికి జైలుశిక్ష (ఒకరికి 4 రోజులు, మరొకరికి 9 రోజులు) విధిస్తూ అడిషనల్ జుడిష్యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ. ఎం. ఎస్. హెచ్. ఆర్. తేజ చక్రవర్తి గారు డిసెంబరు 11న తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు

# ఆలమూరులో కాలభైరవునికి ప్రత్యేక పూజలు

ఆలమూరు,

దక్షిణ భారతదేశంలోనే ఏకైక ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఆలమూరు శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి ఆలయంలో భట్టీశ్వర స్వామి సన్నిధిలో వేంచేసి ఉన్న కాలభైరవుడికి టిటిడి వార్షిక ఆహ్వాన పండితులు ఆలయ అర్చకులు కాళ్ళకూరి సూరిపండు ఆధ్వర్యంలో కాలభైరవాష్టమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులు కూర్మదాసు శంకర్రావు దంపతులు సమర్పించిన గారెలు నివేదన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



# మరోసారి ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో ఆయన హస్తినలో పర్యటించి, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరపనున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా సాగే ఈ పర్యటనకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. షెడ్యూల్ ప్రకారం, డిసెంబర్ 18వ తేదీ సాయంత్రం 6 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళతారు. అదే రోజు రాత్రి కేంద్రంలోని కొందరు కీలక నేతలు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక 19వ తేదీన రోజంతా ఆయన ఢిల్లీలోనే ఉంటారు. పార్లమెంట్ హౌస్‌లో పలువురు కేంద్ర మంత్రులతో వరుస భేటీలు జరపనున్నారు.ఈ సమావేశాల్లో ప్రధానంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతులపై దృష్టి సారించనున్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి అందాల్సిన సహాయం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత కోరనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ద్వారా పలు పెండింగ్ అంశాలు కొలిక్కి వస్తాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# కబ్జాదారులు పై చర్యలు తీసుకోవాలి

## - గుర్ల ప్రాజెక్టు పోరాట కమిటీ

## సచివాలయంలో ఫిర్యాదు



మెంటాడ:

గుర్లగెడ్డ ప్రాజెక్టు మెయిన్ కట్ట కింద భూముల్లోని ఎడమ కాలువ కప్పి వేసిన ధనిక రైతు అప్పన్న రాజుపై తగు చర్యలు తీసుకోవాలని గుర్లగెడ్డ మినీ రిజర్వాయర్ పోరాట సమితి కమిటీ సభ్యులు శుక్రవారం అల్లూరి సీతారామ జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి సచివాలయంలో ఫిర్యాదు చేశారు. రొంపిల్లి రెవిన్యూ పరిధిలో 25 సంవత్సరాల క్రితం ఆరు కోట్ల రూపాయల తో నిర్మించిన ప్రాజెక్టుకు ఆనుకొని సప్లయర్స్ భూమి సుమారు 20 ఎకరాలు రైతుల నుండి భూ సేకరణ చేసిన భూమినే జెసిబి, బ్లేడు బండితో విజయనగరంనకు చెందిన ధనిక రైతు అప్పన్న రాజు ఎటోరో సిటీ మెంబర్ యాజమాన్యం కలిసి ఆ భూమిని చదును చేసి ఎడమ కాలువ కప్పి వెంచర్ వేస్తున్నారని, ఈ తతంగం గత పది రోజుల నుండి కబ్జా చేస్తున్నారని, ఆక్రమణ పనులు నిలిపివేయకపోతే 10 గ్రామాలకు చెందిన మెట్టు పల్లపు భూములు బీడు భూములుగా మారే పరిస్థితి ఉందని,తక్షణమే ఆ పనులు ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని కబ్జాదారులపై తగు చర్యలు చేపట్టాలని పోరాట కమిటీ సభ్యులు రొంపిల్లి సచివాలయ కార్యదర్శి కు వినతి పత్రం అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో గుర్ల గెడ్డ ప్రాజెక్టు పోరాట కమిటీ కార్యదర్శి రాకోటి రాములు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర జాతీయ నాయకులు గంద్రే లక్ష్మణరావు, గంద్రేటి అప్పలనాయుడు, కమిటీ సభ్యులు పుర్మానఅప్పలనాయుడు చెరకాన రామునాయుడు తదితరులు పాల్గొన్నారు

# చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లకు గ్రీన్ సిగ్నల్

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు కర్ణాటక ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్న తర్వాతే మ్యాచ్‌లకు అనుమతి ఇస్తున్నట్లు డిప్యూటీ సీఎం, బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి డీకే శివకుమార్ శుక్రవారం ప్రకటించారు. బెలగావిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు."బెంగళూరు నగరం ప్రతిష్ఠను కాపాడటానికే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తాం" అని శివకుమార్ తెలిపారు. భద్రతా ఏర్పాట్లను హోంమంత్రి జి. పరమేశ్వర పర్యవేక్షిస్తారని, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (%ఖూజూ%) అధ్యక్షుడు వెంకటేశ్ ప్రసాద్, పోలీసు అధికారులతో చర్చించి తుది ప్రణాళికను సిద్ధం చేస్తారని వివరించారు. నిన్న రాత్రి జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.జూన్ 4న జరిగిన ఓ విజయోత్సవ వేడుక సందర్భంగా స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది అభిమానులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన తర్వాత చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణను నిలిపివేశారు. ఇటీవల కేఎస్‌సీఏ అధ్యక్షుడిగా ఎన్నికైన భారత మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్, ఇతర ఆఫీస్ బేరర్లు.. సీఎం, డిప్యూటీ సీఎంను కలిసి మ్యాచ్‌ల పునరుద్ధరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వారి అభ్యర్థన మేరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. తాజా నిర్ణయంతో 2026 ఐపీఎల్ సహా అన్ని మ్యాచ్‌లు ఇకపై ఇక్కడే జరగనున్నాయి.

# మోదీ తీరు పచ్చకామెర్ల సామెతలా ఉంది:

రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, రోగులు పడుతున్న కష్టాలు ప్రధాని మోదీకి కనిపించడం లేదా అని ఆమె ప్రశ్నించారు.ఈ మేరకు షర్మిల ఒక ప్రకటన విడుదల చేశారు. "గిట్టుబాటు ధర లేక రైతులు పంటలను తగలబెడుతున్నా, తుపానులతో సర్వం కోల్పోయినా ప్రభుత్వం ఆదుకోలేని నిర్లక్ష్యం ప్రధానికి కనిపించదు. వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థుల మరణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక వారి కష్టాలు, ఆరోగ్యశ్రీ నిలిచిపోవడంతో రోగుల వేదన ఆయన దృష్టికి రావడం లేదు" అని ఆమె పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, హామీల అమలులో కోతలు విధిస్తున్నారని ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కులను, విభజన హామీలను కూటమి పార్టీలు ప్రధాని కాళ్ల దగ్గర తాకట్టు పెట్టాయని షర్మిల దుయ్యబట్టారు. "వాళ్లు తల ఊపమంటే ఊపే గొర్రెల్లా మారారు కాబట్టే, మోదీకి కూటమి పాలన భేష్ అనిపిస్తోంది. ప్రధాని హోదాలో ఉండి అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన నిజాలు దాగవు" అని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వానిది అసమర్థ పాలన అని, ఆర్భాటాలు తప్ప ఆచరణలో హామీల అమలు శూన్యమని షర్మిల విమర్శించారు. రాష్ట్రంపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, విభజన హామీలు అమలు చేసి, ప్రత్యేక హోదా ఇవ్వాలని, అమరావతి నిర్మాణానికి నిధులు కేటాయించాలని షర్మిల డిమాండ్ చేశారు.

# ఇండిగోకు మరో షాక్..

ప్రముఖ బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగో తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. కొద్ది రోజులుగా వందల కొద్దీ విమానాలను రద్దు చేస్తూ ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ సంస్థపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇదే సమయంలో కంపెనీకి రూ.58.75 కోట్ల జీఎస్టీ జరిమానా విధిస్తూ అధికారులు నోటీసులు జారీ చేశారు.ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ ఈ విషయాన్ని స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఢిల్లీ సౌత్ కమిషనరేట్‌కు చెందిన సీజీఎస్టీ అదనపు కమిషనర్ కార్యాలయం నుంచి నిన్న ఈ ఆర్డర్ అందినట్లు తెలిపింది. మరోవైపు ఇండిగోలో నెలకొన్న గందరగోళంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఇండిగో భద్రత, కార్యాచరణ ప్రమాణాలను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన నలుగురు ఫ్లైట్ ఇన్‌స్పెక్టర్లను విధుల నుంచి తొలగించింది. అటు పరిస్థితిని చక్కదిద్దేందుకు డీజీసీఏ రంగంలోకి దిగింది. ఇండిగో కార్యకలాపాలను నిశితంగా పరిశీలించేందుకు రెండు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను గురుగ్రామ్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసింది. ఈ బృందాలు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు డీజీసీఏకు నివేదిక సమర్పిస్తాయి. ఒక బృందం విమానాల సంఖ్య, పైలట్ల లభ్యత, సిబ్బంది పనిగంటలు, శిక్షణ షెడ్యూళ్లు వంటి కార్యాచరణ అంశాలను పరిశీలిస్తుండగా, మరో బృందం ప్రయాణికులపై ప్రభావం, రిఫండ్‌ల స్థితి, సామాను తిరిగి ఇవ్వడం వంటి అంశాలపై దృష్టి సారిస్తుంది.

# ఇకపై టికెట్ రేట్లు పెంచం

తెలంగాణలో ఇకపై ఏ సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. 'అఖండ-2' సినిమా టికెట్ల పెంపు వివాదం నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భవిష్యత్తులో టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.తమది పేదల కోసం పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వమని, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. "హీరోలకు వందల కోట్ల రూపాయల రెమ్యునరేషన్లు ఇచ్చి, ఆ భారాన్ని పేదలపై మోపడం సరికాదు. టికెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడాన్ని అంగీకరించం" అని కోమటిరెడ్డి అన్నారు. సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లి సినిమా చూడాలంటే ధరలు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసారి 'అఖండ-2' విషయంలో పొరపాటు జరిగిందని, భవిష్యత్తులో ఇది పునరావృతం కాదని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.అంతకుముందు, నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ-2' సినిమా టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసింది. అయితే, ఈ తీర్పును సవాలు చేయగా, డివిజనల్ బెంచ్ నేడు సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేసింది. దీంతో 'అఖండ-2' సినిమాకు పెంచిన టికెట్ ధరలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా అమల్లో ఉండనున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే మంత్రి కోమటిరెడ్డి భవిష్యత్ విధానంపై స్పష్టత ఇచ్చారు.

# వరల్డ్ కప్ గెలిచిన భారత అంధుల మహిళల జట్టుకు పవన్ కల్యాణ్ ఘనసత్కారం

ఈ సందర్భంగా క్రీడాకారిణుల ప్రతిభను కొనియాడుతూ, వారిని ఘనంగా సత్కరించారు.విశ్వవిజేతలుగా నిలిచిన క్రీడాకారిణులకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్, ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ప్రతి క్రీడాకారిణికి పట్టుచీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ వంటి బహుమతులు అందించి గౌరవించారు. అంధ క్రికెటర్లు సాధించిన ఈ విజయం దేశానికే గర్వకారణమని ప్రశంసించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారిణులు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని తెలిపారు.ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక కెప్టెన్‌గా ఉండటం, మరో క్రీడాకారిణి పాంగి కరుణకుమారి కూడా జట్టులో ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కెప్టెన్ దీపిక తన గ్రామమైన తంబలహట్టి తండాకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కరుణకుమారి విజ్ఞప్తులపై కూడా తక్షణమే స్పందించాలని సూచించారు.

# అనకాపల్లి నుండి తిరుమలకు చేపట్టిన గోవింద మాలతో పాదయాత్ర

**- మార్గం మధ్యలో జగ్గంపేటలో నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో ఆతిథ్యం**

**- జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ కలిసిన మాలదారులు**





గండేపల్లి, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 12 : అనకాపల్లి నుండి తిరుపతి పాదయాత్రగా పదిమంది గోవింద మాలదారులు ఈనెల 7వ తేదీ ఆదివారం బయలుదేరారు. ఈ పాదయాత్ర 11వ తేదీ రాత్రి కాకినాడ జిల్లా జగ్గంపేటకు చేరుకుంది. ఆ పాదయాత్ర బృందానికి గండేపల్లి మండలం జెడ్.రాగంపేట పంచాయతీ పరిధిలోగల మోహన్ కృష్ణ రెసిడెన్సిలో గోవింద మాలదారులందరికీ భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఉండడానికి బస, భోజన వసతి ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం తిరిగి పాదయాత్రగా ముందుకు బయలుదేరిన గోవిందులకు నాగేంద్ర చౌదరి ఏర్పాటు చేసిన పండ్లు, దుప్పట్లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందించి, వారిని పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారితో కలసి గోవింద నామస్మరణతో కొంత దూరం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుబిగించాలన్నారు. సుమారు 800 కిలో మీటర్లు దూరం తిరుపతి కాలినడకన బయలు దేరిన వీరి పాదయాత్ర ఆ గోవిందుని దయతో సఫలీకృతం కావాలన్నారు. గోవిందుల అభ్యర్థన మేరకు స్వామి వారి దర్శనానికి తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ప్రతిరోజు నాగేంద్ర చౌదరి అనేక దేవస్థానాలకు పాదయాత్రగా వెళుతున్న భక్తులకు ఆశ్రయము ఇచ్చి భోజన కల్పిస్తున్నారని, హిందూ ధర్మ పరిరక్షణ కోసం, గో రక్షణ కోసం ఆయన చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండపాక అప్పన్న దొర, బద్ది సురేష్, పాలచర్ల మంగరావు, మంద్రు ఎర్ర బాబు, సాయిరాం శ్రీను, రెడ్డి విజయ్, కొట్టేటి సత్తిబాబు, ముచుపల్లి వీర్రాజు, మంచివి ప్రసాద్, దుర్గాజి తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో ఘోర ప్రమాదం


**- లోయలో పడిన ప్రైవేటు బస్సు.. 15మంది మృతి**

**- మృతులు సంఖ్య మరింత పెరిగే అవకాశం**



చింతూరు, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 12 : అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి లోయలో పడింది. చింతూరు - మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో రాజుగారిమెట్ట వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 35 మంది యాత్రికులు ఉన్నారు. వీరిలో 15 మంది మృతిచెందారు. మరికొందరికి గాయాలయ్యాయి. ఘటనాస్థలికి చింతూరు పోలీసులు చేరుకున్నారు. భద్రాచలం దర్శనం పూర్తిచేసుకుని అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులోని ప్రయాణికులు చిత్తూరు జిల్లాకు చెందినవారిగా సమాచారం.

# ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృతజ్ఞతలు తెలిపిన అగ్నికుల క్షత్రియ సంఘాలు



కొత్తపేట, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 12 : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం పాలకమండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా అగ్నికుల క్షత్రియులైన కొత్తపేట మండలం వానపల్లికి చెందిన మాస్కపల్లి త్రిమూర్తులును నియమించినందుకు ఎమ్మెల్యే బండారుకు ఆ సామాజిక వర్గీయులు కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో వారంతా ఎమ్మెల్యేను కలుసుకుని ధన్యవాదాలు తెలిపారు. పాలకమండలిలో పాయకరావుపేటకు చెందిన గోశాల అప్పలనరసమ్మ ఇప్పటికే సభ్యులుగా స్థానం పొందారని, మాస్కపల్లి త్రిమూర్తులును ప్రత్యేక ఆహ్వానితులుగా సైతం అవకాశం కల్పించడం సంతోషదాయకమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాత పినపోతు గజేంద్రుడు విగ్రహాన్ని ఆలయం వద్ద ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వారికి తెలిపారు. అగ్నికుల క్షత్రియ సామాజికవర్గానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలియజేశారు.

# గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేసే సిపిఎం అభ్యర్థి కుంచం ఇందిర నరసయ్యను గ్రామ సర్పంచిగా గెలిపించండి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి**



సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 12 : నరసింహులగూడెం గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే నరసింహులగూడెం గ్రామ సీపీఎం సర్పంచ్ అభ్యర్థి కుంచం ఇందిర నరసయ్య ఉంగరం గుర్తుకు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. నరసింహులగూడెం గ్రామ సిపిఎం సర్పంచ్ అభ్యర్థినీ మరియు వార్డు సభ్యులను గెలిపించాలని కోరుతూ ఈ రోజు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరసింహులగూడెం గ్రామ అభివృద్ధి సీపీఎం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కలిగి, ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పించడంలో సిపిఎం పార్టీ అగ్రభాగంలో ఉందన్నారు. సిపిఎం సర్పంచిగా గెలిస్తే అవినీతికి తావు లేకుండా స్వచ్ఛమైన పరిపాలన అందిస్తుందన్నారు. సిపిఎం పార్టీని ఓడించేందుకు గ్రామంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ అనైతిక పొత్తు కుదుర్చుకోవడం సిగ్గుచేటని అన్నారు. నీతిగా, నిజాయితీగా ప్రజల కోసం పోరాటం చేసే వాళ్ళను గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ప్రజలకోసం పోరాటాలు నిర్వహించి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన చరిత్ర ఎర్రజెండకే ఉందన్నారు. అమరవీరుల స్ఫూర్తితో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని అన్నారు. సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, సర్పంచి అభ్యర్థి కుంచం ఇందిర నరసయ్య, సిపిఎం అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, న్యాయవాది ఉయ్యాల నర్సయ్య, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి జూలకంటి కొండారెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యుడు సోమపంగు నర్సయ్య, శాఖా కార్యదర్శులు మారం వెంకటరెడ్డి, మొగిలిచెర్ల సీతారాములు, నందిపాటి శేఖర్, బొంత స్వరూప, వార్డు అభ్యర్థులు ఉబ్బపెల్లి నాగమణి, కొప్పుల నారాయణ, సోమపంగు గురవయ్య, జూలకంటి రాములమ్మ, మొగిలిచెర్ల నాగమ్మ, జూలకంటి విమలమ్మ, షేక్ ఫర్వీన్ బేగం, ఉయ్యాల పావని, సోమపంగు రేణుక, మొగిలిచెర్ల శివరాజు, నాయకులు పిడమర్తి అబ్రహం, ఏలుగురి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల మీడియా అక్రిడేషన్ కార్డుల గడువు 5 నెలలు పెంపు

జర్నలిస్టుల ప్రస్తుత అక్రెడిటేషన్ కార్డుల గడువును మరో 5 నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు 01.09.2025 నుండి 31.01.2026 వరకు గడువు పెంచింది. కొత్త అక్రెడిటేషన్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకుఅక్రెడిటేషన్ లేకపోవడం వల్ల అధికారిక పనుల్లో అంతరాయం రాకుండా ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

# 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం

**-జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్**






- విజయనగరం:ఈ నెల 24న జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ ఆదేశించారు. దీనిలో భాగంగా ఈ నెల 18 నుంచి వారోత్సవాలను నిర్వహించాలని సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవంపై తమ ఛాంబర్లో సంబంధిత అధికారులు, సభ్యులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్ధ సత్వర పరిష్కారం అన్న ఇతివృత్తంతో ఈ ఏడాది వినియోగదారుల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగా పాఠశాల, ఇంటర్ విద్యార్ధులకు తెలుగు, ఇంగ్లీషులో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తామని ప్రకటించారు. జిల్లా స్థాయిల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల క్రింద రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో మొదటి బహుమతులు సాధించినవారిని విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని చెప్పారు. వారోత్సవాల్లో భాగంగా వినియోగదారులకు అవగాహన కల్పించేవిధంగా ర్యాలీలు, ఫోటో ప్రదర్శనలను నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ప్రతీరోజూ ప్రతిజ్ఞ ఉంటుందన్నారు. ఈ వారోత్సవాల్లో విద్యార్దులకు అవగాహన కల్గించి, వారిని భాగస్వాములను చేసే ఉద్దేశ్యంతో ఈ సారి వినియోగదారుల దినోత్సవాన్ని పాఠశాల లేదా కళాశాలలో నిర్వహించనున్నట్లు జెసి చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరా అధికారి జి.మురళినాథ్, డిఈఓ యు.మాణిక్యంనాయుడు, లీగల్ మెట్రాలజి డిసి బి.మనోహర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి.వెంకటరమణ, వివిధ వినియోగదారుల సంఘాలలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు చదలవాడ ప్రసాద్, పిఎస్‌బి నాయుడు, ఎం.ఎస్.శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# అఖండ విజయం

గతంలో ఒక ఇంటర్వ్యూలో బోయపాటి ఒక మాట చెప్పారు.. "సినిమా మొదలయ్యాక ప్రేక్షకులు ఒక 20 నిమిషాలు మనల్ని క్షమిస్తారు.. ఆ తర్వాత మనమే వాళ్ళను కథలోకి తీసుకెళ్ళాలి" అని.

బోయపాటి ఆ మాటను తూచా తప్పకుండా పాటించారు. ఫస్టాఫ్ మొదలైన 20 నిమిషాలు ప్రేక్షకుడిని అలా వదిలేసి, ఆ తర్వాత మెల్లగా సినిమాలోకి లాక్కెళ్ళారు. కాదు కాదు.. తెలివిగా లాక్కొని పోయి ఇరికించేశారు!

ఫస్టాఫ్ అంతా ఏదో రొటీన్ గా నడిపించేసి, ఇంటర్వెల్ కి వచ్చేసరికి ఒక భారీ ఫైట్, అఖండ ఎంట్రీతో "అమ్మో ఏదో జరగబోతోంది" అనే అంచనాలు పెంచేశారు. ఆ నమ్మకంతో సెకండాఫ్ కోసం కూర్చున్న ప్రేక్షకుడికి అసలు సినిమా (చుక్కలు) మొదలవుతుంది.

ఫస్టాఫ్ కే ఒకరిద్దరు కాదు, ఏకంగా 3, 4 విలన్లను పరిచయం చేసిన బోయపాటి.. వాళ్లు చాలరన్నట్టు మెయిన్ విలన్లుగా చైనా బ్యాచ్ ని దింపారు. పోనీ అక్కడితో ఆగాడా? అది కూడా సరిపోలేదని ఆది పినిశెట్టిని తాంత్రికుడిగా ఇరికించారు. ఆదికి ఒక పొడుగాటి ఫ్లాష్ బ్యాక్, అందులోనూ ఒక భయంకరమైన ఫైట్ పెట్టి, ఆదిని కూడా పాపం ఈ రొంపిలోకి లాగారు.

ఇక సెకండాఫ్ స్క్రీన్ ప్లే గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఇది ఒక సైకిల్ లా సాగుతుంది..

బాలయ్య ఎంట్రీ – సనాతన ధర్మం మీద ఒక పెద్ద 'క్లాసు' పీకడం. చైనా వాడో, తాంత్రికుడో ఎదురొస్తే శూలంతో నరకడం – ఒక 'ఫైటు', మళ్ళీ ఇంకో పెద్ద 'క్లాసు'.. మళ్ళీ ఇంకో భయంకరమైన 'ఫైటు'.

ఇలా "క్లాసు–ఫైటు–క్లాసు–ఫైటు" అంటూ లూప్ లో సాగే ఈ కథనంలో, థియేటర్లో ఇరుక్కున్న ప్రేక్షకుడు పద్మవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుడిలా ఫీల్ అవుతాడు. అఖండ తెరమీద విలన్లను పొడుస్తుంటే.. కింద ఆడియన్స్ ని తన ఉపన్యాసాలతో పొడుస్తూ సహనంతో ఒక ఆట ఆడుకున్నాడు.

ఈ సినిమాతో బోయపాటి తన పరిధులు దాటి, ఆకాశాన్ని దాటి, చివరకు గ్రహాలను కూడా దాటి నేరుగా కైలాసానికి వెళ్ళిపోయారు. "నా భూతో నా భవిష్యత్" అన్నట్టు.. ఏకంగా కైలాసంలో ఉన్న శివుణ్ణి కూడా క్యారెక్టర్ లా మార్చేసి సినిమాలోకి లాగారు.

అంతటితో ఆగితే ఆయన బోయపాటి ఎందుకు అవుతారు? తగలబడిన మనిషి ఆత్మ రూపంలో బయటకు వచ్చి శివుడితో డిస్కషన్ పెట్టడం, లాజిక్ లకు సమాధులు కట్టడం.. ఇవన్నీ చూశాక బోయపాటి వేరే లెవెల్ కి (ఏ లెవలో మీకే తెలియాలి) వెళ్లిపోయాడని అర్థమవుతుంది.

తాంత్రికుడు ఉన్నాడు కదా అని పిశాచాలను కూడా వదలకుండా వాడేసుకున్న విధానం చూస్తే.. "అబ్బో.. అబ్బో.. అబ్బో.." అనక తప్పదు.

ఫైనల్ పంచ్ :

'అఖండ 2' – బోయపాటి మార్క్ 'తాండవం'.. కానీ అది స్క్రీన్ మీద కాదు, ఆడియన్స్ తల మీద! శివుడి ఆజ్ఞ అయితేనే థియేటర్ కి వెళ్ళండి






## బిగ్‌బాస్ వల్ల నష్టపోయా

**-: కరాటే కల్యాణి సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 12 : తెలుగు బిగ్‌బాస్ సీజన్ 9 ముగింపు దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో గతంలో ఈ షోలో పాల్గొన్న నటి కరాటే కల్యాణి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... బిగ్‌బాస్ షోలో పాల్గొనడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని, షో అగ్రిమెంట్ కారణంగా సినిమా అవకాశాలు తగ్గిపోయాయని, తాను పూర్తిగా ఇండస్ట్రీకి దూరమయ్యానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరలవుతున్నాయి.

## 'ధురంధర్' అద్భుతం.. రణ్‌వీర్ నటన హైలైట్: - అల్లు అర్జున్

**-బాలీవుడ్ చిత్రం 'ధురంధర్'ను వీక్షించిన బన్నీ**

**-సోషల్ మీడియా వేదికగా సినిమాపై ప్రశంసల వర్షం**

**-రణ్‌వీర్ సింగ్ నటన సినిమాకే హైలైట్ అని కితాబు**



దర్శకుడు ఆదిత్య ధర్‌తో పాటు చిత్ర బృందానికి అభినందనలు బాలీవుడ్‌లో కలెక్షన్ల సునామీ సృష్టిస్తున్న 'ధురంధర్' చిత్రంపై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రశంసల వర్షం కురిపించారు. తాజాగా ఈ సినిమాను వీక్షించిన ఆయన, ఎక్స్ వేదికగా చిత్ర బృందాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. సినిమా అద్భుతంగా ఉందని, ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడాలని అన్నారు.

"ఇప్పుడే 'ధురంధర్' సినిమా చూశాను. అత్యుత్తమ నటన, అద్భుతమైన సాంకేతికత, అద్భుతమైన సౌండ్‌ట్రాక్‌లతో కూడిన గొప్ప చిత్రం ఇది" అని అల్లు అర్జున్ తన పోస్టులో పేర్కొన్నారు. ముఖ్యంగా రణ్‌వీర్ సింగ్ నటన గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "నా సోదరుడు రణ్‌వీర్ సింగ్ తన నటనతో మరోసారి ప్రేక్షకులను కట్టిపడేశాడు. సినిమా మొత్తానికే హైలైట్‌గా నిలిచాడు" అంటూ కితాబిచ్చారు.

అలాగే అక్షయ్ ఖన్నా పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉందని, సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ తమ పాత్రలలో జీవించారని కొనియాడారు. హీరోయిన్ సారా అర్జున్ నటన కూడా ఆకట్టుకుందని తెలిపారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ఆదిత్య ధర్‌ను 'కెప్టెన్' అని సంబోధిస్తూ, ఎంతో పట్టుదలతో ఈ చిత్రాన్ని విజయవంతంగా రూపొందించారని అభినందించారు. చిత్ర బృందం, సాంకేతిక నిపుణులు, నిర్మాతలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు

Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com



Organising By
CINETARIA FOUNDATION
HCG
HYDERABAD CYCLISTS GROUP
SAVE
CINEMA
KILL PIRACY
Cinetaria
MEDIA WORKS
PAANCHAJANYA
Support Small Budget Cinema - Cyclethon
Date: December 21, 2025 from 6.45 am onwards
Venue: Film Chamber to KBR Park, Jubilee Hills, Hyderabad
Organising By
Cinetaria Foundation & Cinetaria Media Works
Supporting By
Hyderabad Cycling Group
support a cause
Participate & Get T-Shirt & Cap
Participation Certificate
For Free Registration: 87122 17555 / 9885440308
సంతోషం
చలన చిత్రం
Tollywood Digital Magazine
METRO TV
సిల్వర్ స్క్రీన్
సింహగర్జన
విజయ చిత్ర
Media South
KINNERA
WELFARE SOCIETY
MeraEvents
allevents
book my show


EXCLUSIVELY FOR FILM INDUSTRY
& BUSINESS LEADERS
Cinetaria
MEDIA WORKS
Media Partner
THE TIMES OF INDIA
Cinetaria
LUXURY EXPO 2025
PROPERTY | AUTOMOBILE | JEWELLERY | LIFESTYLE
Exclusively Designed for Excellence and Dreamers...
Luxury Lifestyle Legacy
SCAN FOR
VVIP GOLDEN PASS
#THE_GAME_CHANGER_EVENT
DEC
27-28
2025
Beyond the Box Office, Invest in the Empire That Defines your Legacy
METRO TV
Jubilee Hills Convention Center
Jubilee Hills, Hyderabad, Telangana